

ప్రాచీన భారతదేశ చరిత్ర

సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ



suryaapragnamagazine@gmail.com


బుధవారం 12 నవంబర్ 2025

పేజీలు 8



# బాలలు .. భావిభారత నిర్మాతలు..

## పాలిటి ★ ఎకానమి ★ జనరల్ సైన్స్



సివిల్స్‌కు వేళాయె..!


ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి



కరెంట్ అఫైర్స్



నూతన విద్యావిధానం

APPSC,TGPSC
JL/DL/Group 2
Exams Special

# ప్రాచీన భారతదేశ చరిత్ర

## Concept based Questions

**1. తఖ్త్-ఇ-బాహి శాసనం ఏ విదేశీ చక్రవర్తి చరిత్రను తెలియజేస్తుంది?**
1. మీనాండర్ 2. డెయ్రిత్రియస్
3. గండోఫర్నెస్ 4. మౌజ్

**2. పర్షియన్ల రాజు డెరియస్‌కి గ్రీకు అలెగ్జాండర్‌కు మధ్య 330 బిసిలో జరిగిన అరబేలా లేదా ఇజస్ యుద్ధంలో ఓడిన డెరియస్, తన కుమార్తెను అలెగ్జాండర్‌కి ఇచ్చి పెండ్లి జరిపాడు. ఆమె పేరేది?**
1. స్టోఫిరా 2. స్టాటిరా
3. హెలెన్ 4. హెరిమోడెన్

**3. 327 బిసిలో అలెగ్జాండర్ భారత దండయాత్రను ఎదిరించి ప్రయత్నించిన రాణి ఎవరు?**
1. మశకావతి 2. చారుమతి
3. సుప్రీతి 4. సుజాత

**4. గ్రీకుల రచనల్లో పోసానిసిన్ గా పిలువబడిన పర్వతాలేవి?**
1. వింధ్య పర్వతాలు 2. మహేంద్రగిరి
3. హిమాలయాలు
4. ఆరావళీ పర్వతాలు

**5. సి-14 కార్బన్ మెథడ్‌ను కనుగొన్నది?**
1. లిబ్బి 2. థాంసన్
3. లీచి 4. మోర్గాన్

**6. జీవమే లేని యుగాన్ని ఇలా పిలిచారు.**
1. ప్రోటెరోజోయిక్ 2. అజోజోయిక్
3. పాలియాజోయిక్ 4. కనోజోయిక్

**7. భారతదేశంలో వ్యవసాయాన్ని ఆరంభించిన జాతి ఏది?**
1. ఆస్ట్రలాయిడ్ 2. మంగోలాయిడ్
3. నిగ్రిటో 4. ద్రవిడ

**8. నవీన రాతియుగపు మానవుని సమాధులైన ససిస్త్‌లు బయల్పడిన ప్రదేశం?**
1. మస్కి 2. తిరుత్తణి
3. తిరుపతి 4. తిరునగరి

**9. తమిళనాడులోని పయ్యంపల్లి ఏ యుగపు కాలానికి ప్రసిద్ధి?**
1. ప్రాచీన 2. మధ్య
3. నవీన 4. కంచు

**10. ఆర్యుల గురించి తెలిపే ఒకే ఒక శాసనం భోగజ్‌కాయీ ఏ సంవత్సరంలో వేయబడింది?**
1. క్రీపూ 1400 2. క్రీ.పూ. 1200
3. క్రీ.పూ. 1300 4. క్రీ.పూ. 1500

**11. భారతదేశ జాతుల వరుసక్రమం ఇలా ఉంది?**
1. నిగ్రిటో-ఆస్ట్రిక్-హెమెటిక్-నార్డిక్-ద్రవిడ
2. నిగ్రిటో-హెమెటిక్-ఆస్ట్రిక్-ద్రవిడ-నార్డిక్
3. నార్డిక్-ఆస్ట్రిక్-ద్రవిడ-హెమెటిక్-నిగ్రిటో
4. నార్డిక్-ద్రవిడ-ఆస్ట్రిక్-హెమెటిక్-నిగ్రిటో

**12. ఈ క్రింది నదులలో వేద యుగపు కాలంలో ఏ నదిని వాణిజ్య నదిగా పిలిచారు?**
1. రావి, సట్లేజ్ 2. చీనాబ్, బియాస్
3. గోమల్, గంగా 4. కుభ్ర, ఖూబా

**13. ఆర్యుల కాలం నాటి మట్టి పాత్రలు ఏ రంగుతో కూడి ఉన్నాయి?**
1. నలుపు-తెలుపు 2. కాషాయం
3. ఎరుపు-తెలుపు 4. ఇవేవీకావు

**14. రుగ్వేదంలోని పది మండలాలలో లేని మండలం ఏది?**
1. అత్రి మండలం 2. వామదేవ మండలం
3. కాణ్వ మండలం 4. నారాయణ మండలం

**15. వేదకాలం నాటి 'మరీచి'కి సంబంధం ఉన్న విషయం?**
1. జ్యోతిష్యం 2. చందస్సు
3. నిరుక్త 4. వ్యాకరణ

**16. యముడితో పోరాడే నచికేతుడి కథ కల ఉపనిషత్ ఏది?**
1. కఠోపనిషత్ 2. కేనోపనిషత్
3. బృహదారణ్యకోపనిషత్
4. తైత్తరీయ ఉపనిషత్

**17. గ్రీకుల చేత హైపోసిస్‌గా పిలువబడిన నది ఏది?**
1. రావి 2. బియాస్
3. సట్లేజ్ 4. జీలం

**18. ఆర్యుల కాలంలో ఒక ఆయుధమయిన 'వర్మ' అనగా ఏమిటి?**
1. కత్తి 2. బడిత
3. కవచం 4. వింటినారి

**19. ఆర్యుల జన్మస్థానం భారదేశమే అన్నది ఎవరు?**
1. కె.ఎమ్. మున్షి 2. పెంకా
3. బ్రాడ్‌స్టిన్ 4. తిలక్

**20. భోగజ్‌కోయి శాసనం ఏ రెండు భాషలకు దగ్గరగా ఉంది?**
1. హిటైట్-పర్షియా 2. హిటైట్-సంస్కృతం
3. సంస్కృతం-హిందీ 4. ఆఫ్ఘనీ-ఉర్దూ



**21. రాముడు-సీత సమేతంగా లక్ష్మణుడితో కలసి ఆంధ్రాలోని గోదావరీ నదీ వద్దనున్న పంచవటిని దర్శించాడు. ఈ బృందానికి ఆహ్వానం పలికిన ఋషి ఎవరు?**
1. విశ్వామిత్ర 2. అగస్త్యుడు
3. వశిష్ఠుడు 4. హువిష్క

**22. ఆర్యుల కాలం నాటి ఉష్నీష్టం అనగా?**
1. కడియం 2. ఉత్తరీయం
3. కండువా 4. తలపాగా

**23. ఆర్యుల గురించి రుగ్వేదిక్ ఇండియా పుస్తకాన్ని రచించింది ఎవరు?**
1. తిలక్ 2. ఎ.సి. దాస్
3. వారెన్ 4. మున్షి

**24. ఆర్య అనే పదం ఐరేయన్ అనే ఏ భాషా పదానికి చెందినది?**
1. గ్రీకు 2. సంస్కృతం
3. సింధు 4. పర్షియా

**25. ప్రాచీన ప్రపంచ నాగరికతలలో చక్రాన్ని తొలిగా తయారు చేసిన నాగరికత?**
1. అక్కాడియా 2. అమోరైట్
3. బాబిలోనియా 4. సుమేరియా

**26. మాత్రా ప్రయోగం చేసి కన్యను తల్లిగా మార్చి వివాహం చేసుకునే పద్ధతిని ఏమని పిలుస్తారు?**
1. రాక్షస వివాహం
2. ఆర్ష వివాహం 3. పైశాచ వివాహం
4. అసుర వివాహం

**27. రుగ్వేదంలో ఎక్కువ భాగం రుక్కులను (103) రచించిన ఋషి?**
1. అగస్త్యుడు 2. వశిష్ఠుడు
3. విశ్వామిత్ర 4. భరద్వాజ

**28. వేయి సంవత్సరాలు బ్రతికినాడని చెప్పుకునే రుగ్వేద ఋషి ఎవరు?**
1. విశ్వామిత్ర 2. భరద్వాజ
3. అగస్త్యుడు 4. మైత్రేయ

**29. ఈ క్రింది వేదాలలో ఏది పశుపోషక జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది?**
1. యజుర్వేదం 2. రుగ్వేదం
3. అధర్వణ వేదం 4. సామవేదం

**30. తాత్విక భావాలకు స్థానమిచ్చే వేద వాఙ్మయం ఏది?**
1. సంహితలు 2. బ్రాహ్మణాలు
3. ఉపనిషత్తులు 4. అరణ్యకాలు

**31. రుగ్వేదంలోని పది మండలాలలోని వాటిని ప్రాచీన నుండి కాలక్రమణికలో ఉంచండి?**
1. 1,2,3,4 2. 2,7,1,10
3. 7,2,1,10 4. 1,10,2,7

**32. దివందర్ దట్ వాజ్ ఇండియా పుస్తకాన్ని రచించినది ఎవరు?**
1. ఆర్.సి. మంజుదార్ 2. ఎ.ఎల్. భాష్యం
3. ఖురానా 4. ఫ్రెరీ

**33. ఈ క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.**
1. పిలినికులు, భోజకులు, పైరిండులు, అభిరుచి
2. మూతిబలులు, శబరులు, పుండ్రులు, పులింద్రులు
3. యదు, పురు, తుర్వాస, అను, ఫక్తు
4. కదంబులు, సేనలు, పాలలు, ఆనందగోత్రలు

**34. దేవతలకు, మనుషులకు మధ్యవర్తి అయిన రుగ్వేద కాలం నాటి దేవుడెవరు?**
1. బ్రహ్మ 2. అగ్ని
3. ఇంద్ర 4. వరుణ

**35. పూర్వ చరిత్రకు-చరిత్ర యుగానికి మధ్య స్పష్టమ యిన తేడా చెప్పే లోహం ఏది?**
1. రాగి 2. ఇత్తడి
3. ఇనుము 4. వెండి

**36. ఈ క్రింది వానిలో వ్యవసాయపు పనులు గురించి, నాగళ్ళు గురించి వివరించే బ్రాహ్మణం ఏది?**
1. ఐతరేయ బ్రాహ్మణం
2. శతపద బ్రాహ్మణం
3. గోపధ బ్రాహ్మణం
4. చాందోగ్య బ్రాహ్మణం

**37. వేదాలలో కన్పించే గార్గి తన సంవాదనతో ఎవరిని ఇబ్బంది పాలు చేసింది?**
1. భరద్వాజ 2. యజ్ఞావల్క
3. వశిష్ట 4. అగస్త్య

**38. ఈ క్రింది వానిలో ఏ వేదం రాజరిక లక్షణాల గురించి చెపుతుంది?**
1. యజుర్వేదం 2. అధర్వణ వేదం
3. రుగ్వేదం 4. సామవేదం

**39. ఈ క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి?**
1. బ్రాహ్మణాలు 2. అరణ్యాలు
3. ఉపనిషత్తులు 4. శ్రుతులు

**40. వేదాలలో తరచుగా ద్విజులు అని పిలువబడినవారు ఎవరు?**
1. శూద్రులు 2. బ్రాహ్మణులు
3. వైశ్యులు 4. క్షత్రియులు

**41. వేదం ఎన్ని వివాహాలను అంగీకరించింది?**
1. 2 2. 4
3. 5 4. 3

**42. ఈ క్రింది వానిలో అనులోమ వివాహం ఏది?**
1. శూద్ర కన్య వైశ్యుల వరుడితో వివాహం
2. క్షత్రియ కన్య వైశ్య కుమారుడితో వివాహం
3. క్షత్రియుడు బ్రాహ్మణ కన్యతో వివాహం
4. క్షత్రియ కన్య శూద్ర వరుడితో వివాహం

**43. ఆర్యుల చేత సప్త సింధుగా పిలువబడిన ప్రాంతం ఏది?**
1. కాశ్మీర్ 2. పంజాబ్
3. కాబూల్ 4. పైవన్నీ

**44. దశరాజు గణ యుద్ధం విషయంలో ఇది నిజం కాదు?**
1. రావి నదీ జలాల కోసం జరిగింది.
2. ఖూబా, కుభ్ర, గోమల్ నదీ బయళ్ళ కోసం
3. విశ్వామిత్రుడు విపాశను రెండుగా చీల్చాడు
4. ఖూబా, కుభ్ర, జీలం, పచ్చిక బయళ్ళ కోసం జరిగింది.

**45. విషానత్త అనగా?**
1. ప్రజారంజక పాలకుడు
2. ప్రజా భక్షక పాలకుడు
3. నిరంకుశ పాలకుడు
4. గణాధిపతి

**జవాబులు :**

1)3, 2)2, 3)1, 4)3, 5)1, 6)2, 7)4, 8)1 9)1, 10)1, 11)2, 12)3, 13)2 14)4, 15)1, 16)1, 17)4, 18)3, 19)1, 20)2, 21)2, 22)4, 23)2, 24)4, 25)4, 26)3, 27)2, 28)2, 29)2, 30)3, 31)3, 32)2, 33)4, 34)2, 35)3, 36)2, 37)2, 38)2, 39)4, 40)1, 41)2, 42)1, 43)4, 44)4, 45)2



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ఇండియన్ పాలిటీ

## భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు**
(Fundamental Rights)
**మాదిరి ప్రశ్నలు**

(గత వారం తరువాయి...)

**7. క్రింది వాటిలో "రాజ్యాంగ పరిహార హక్కు" (Right to Constitutional Remedies - Article 32) కింద జారీచేసే రిట్‌లను (Writs) సరియైనవిగా గుర్తించండి ?**


I. హేబియస్ కార్పస్ (Habeas Corpus) - అక్రమ నిర్బంధాలపై విడుదల ఆజ్ఞ.
II. మాండమస్ (Mandamus) - అధికారికి తన బాధ్యతలు నిర్వర్తించమని ఆజ్ఞ.
III. ప్రొహిబిషన్ (Prohibition) - కోర్టు తన పరిధి మించినప్పుడు నిషేధం విధించే ఆజ్ఞ.
IV. సెర్షియోరారి (Certiorari) - ఉన్నత న్యాయస్థానం తక్కువ స్థాయి కోర్టు తీర్పును పరిశీలించి రద్దు చేయగలదు.
V. కో వారంటో (Quo Warranto) – చట్టబద్ధమైన అధికార స్థానం గురించి విచారణ.

a) I, II, III
b) II, III, IV
c) I, II, III, IV, V
d) I, III, V

సరైన సమాధానం :c) I, II, III, IV, V

వివరణ:
I Habeas Corpus అంటే "బంది ప్రత్యక్షం" అక్రమ నిర్బంధితులను కోర్టు ముందు హాజరుపరచి విడుదల చేయమని ఆజ్ఞ.
II Mandamus అంటే "పరమదేశం" ప్రభుత్వ అధికారి లేదా సంస్థ తన చట్టబద్ధ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆజ్ఞ.
III Prohibition అంటే "నిషేధం" దిగువ కోర్టు తన పరిధి మించి విచారణ చేస్తే, దానిపై ఆపివేయమని ఆజ్ఞ.
IV Certiorari అంటే "ఉన్నత న్యాయస్థాన పరిశీలన" తక్కువ స్థాయి కోర్టు నిర్ణయాన్ని పైకోర్టు సమీక్షించి రద్దు చేయగలదు.
V Quo Warranto అంటే "అధికార పృచ్ఛ" ఒక వ్యక్తి ప్రజా హోదాలో చట్టబద్ధంగా ఉన్నాడో లేదో విచారించుట.

**8. క్రింది రిట్ల (Writs) యొక్క అర్థాలను సరియైనవిగా ఎంచుకోండి ?**




I. హేబియస్ కార్పస్ (Habeas Corpus) – లాటిన్ పదం, "To have the body of" అనే అర్థం.
II. మాండమస్ (Mandamus) – లాటిన్‌లో "We Command" అనే అర్థం.
III. ప్రొహిబిషన్ (Prohibition) – "నిషేధించడం" లేదా "తప్పించడం" అనే అర్థం.
IV. సెర్టియోరరి (Certiorari) –"ప్రశంసించడం" లేదా "స్వీకరించడం" అనే అర్థం.

a) I, II, III
b) I, II, IV
c) II, III, IV
d) I, III, IV

సరైన సమాధానం: a) I, II, III

వివరణ:
I - Habeas Corpus లాటిన్ పదం, దీని అర్థం "To have the body of." అక్రమ నిర్బంధితుని కోర్టు ముందు హాజరుపరచమని ఆజ్ఞ. "శరీరాన్ని కోర్టు ఎదుటకు తేవాలి" అని
II Mandamus లాటిన్ పదం, దీని అర్థం "We Command." ఒక అధికారి తన చట్టబద్ధమైన కర్తవ్యాన్ని చేయమని ఆజ్ఞ.
III - Prohibition అంటే "To forbid" లేదా "To prohibit." దిగువ కోర్టు తన పరిధిని మించి పనిచేస్తే ఆపమని ఆజ్ఞ.
IV - Certiorari అంటే "To be certified" లేదా "To be informed," కానీ "ప్రశంసించడం" లేదా "స్వీకరించడం" కాదు. ధ్రువీకరించు అని అర్థం.

**9. భారత రాజ్యాంగంలోని Article 15(5) ప్రకారం OBC రిజర్వేషన్లు విద్యాసంస్థల్లో చేర్చిన రాజ్యాంగ సవరణ ఏది?**

a) 89వ సవరణ చట్టం (2003)
b) 90వ సవరణ చట్టం (2003)
c) 92వ సవరణ చట్టం (2003)
d) 93వ సవరణ చట్టం (2005)

సరైన సమాధానం: d) 93వ సవరణ చట్టం (2005)

వివరణ:
Article 15(5) ని భారత రాజ్యాంగంలో 93వ సవరణ చట్టం, 2005 ద్వారా చేర్చారు. దీని ప్రకారం, ప్రభుత్వం లేదా ప్రైవేట్ విద్యాసంస్థలలో OBC, SC, ST వర్గాలకు విద్యలో ప్రవేశాల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించవచ్చు.

**10. క్రింది ప్రాథమిక హక్కులలో ఏవి కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయి?**

a) ఆర్టికల్ 19 కింద హక్కులు
b) ఆర్టికల్ 25 కింద హక్కులు
C) ఆర్టికల్ 21 కింద హక్కులు
d) ఆర్టికల్ 14 కింద హక్కులు

సరైన సమాధానం: a) ఆర్టికల్ 19 కింద హక్కులు

వివరణ:
Article 19 కింద ఉన్న ఆరు హక్కులు – మాట్లాడే , భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సమావేశం, సంఘం ఏర్పాటు, దేశంలో ఎక్కడైనా నివసించడం, ఏ వృత్తినైనా చేపట్టడం – కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయి.

**11. భారతదేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన సమయంలో కూడా క్రింది ప్రాథమిక హక్కుల్లో ఏది రద్దు చేయబడదు?**

a) ఆర్టికల్ 14 – సమానత్వ హక్కు
b) ఆర్టికల్ 19 – స్వేచ్ఛ హక్కు
c) ఆర్టికల్ 21 – జీవన హక్కు
d) ఆర్టికల్ 22 – నిర్బంధ నిరోధక హక్కు

సరైన సమాధానం: c) ఆర్టికల్ 21

వివరణ:
Article 21 (Right to Life and Personal Liberty) అత్యవసర పరిస్థితి సమయంలో కూడా రద్దు చేయరాదు.
Article 19 మాత్రం జాతీయ అత్యవసర పరిస్థితి (National Emergency) సమయంలో సస్పెండ్ చేయబడవచ్చు.

**సత్య ఇర్గదిండ్ల**
**SATYA SIR APP**
**9177323403**



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**4. ఆర్థిక వ్యవస్థ (ఎకనామిక్ సిస్టమ్) :**

❍ ఒక దేశంలో వస్తు, సేవల ఉత్పత్తి కోసం లభ్యమయ్యే వనరులను, సమర్థవంతముగా కేటాయించి, వస్తు సేవలను ఉత్పత్తి, పంపిణీ చేసే పద్ధతిని ఆర్థిక వ్యవస్థ అంటారు.
❍ ఒక దేశంలో అందుబాటులో ఉండే వనరులు, వస్తు సేవలను ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక ప్రకారము (ఒకే యంత్రాంగం) వివిధ వస్తు సేవలను ఉత్పత్తి చేసి పంపిణీ చేసే పద్ధతినే ఆర్థిక వ్యవస్థ అంటారు.
❍ ప్రజలు తమ కోరికలను తృప్తి పరచుకొనుటకు తమను తాము ఏ విధముగా వ్యవస్థీకరించుకుంటారో ఆ విధానమునే ఆర్థిక వ్యవస్థ అంటారు.
❍ దేశంలో వస్తుసేవల ఉత్పత్తి, పంపిణీలను ఎవరు నిర్వహించాలో నిర్ణయించే పద్ధతే ఆర్థిక వ్యవస్థ.
❍ ఏ వస్తువును ఉత్పత్తి చేయాలి, ఎంత పరిమాణంలో ఉత్పత్తి చేయాలి, వాటిని ఎలా ఉత్పత్తి చేయాలి, ఎవరి కోసం ఉత్పత్తి చేయాలి అనే విధానపరమైనటువంటి నిర్ణయాల సారాంశమే ఆర్థిక వ్యవస్థ అంటారు.
❍ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ, సామ్యవాద ఆర్థిక వ్యవస్థ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని మూడు రకాలుగా సూచించవచ్చు.
❍ ఈ ఆర్థిక వ్యవస్థను సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థ, మార్కెట్ ఆర్థిక వ్యవస్థగా కూడా సూచిస్తారు.

**5. బదిలీ చెల్లింపులు (ట్రాన్స్‌ఫర్ పేమెంట్స్) :**

❍ సాధారణంగా సంక్షేమం, విద్యార్థి గ్రాంట్లు, మరియు సామాజిక భద్రత వంటి సామాజిక కార్యక్రమాల ద్వారా వ్యక్తులకు ప్రభుత్వం చెల్లింపులను వివరించ దానికి బదిలీ చెల్లింపులు అనే భావనను ఉపయోగిస్తారు.
❍ ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనక పోయిన వచ్చే ఆదాయాన్ని బదిలీ చెల్లింపులు అంటారు.
❍ ఉత్పత్తికి ఎటువంటి తోడ్పాటు, సహకారం అందించకపోయినా పొందిన ఆదాయాన్ని బదిలీ చెల్లింపులు అంటారు.
❍ ఎటువంటి ప్రతిఫలం, సహకారం ఆశించకుండా ఉచితంగా లభించేవి బదిలీ చెల్లింపులు.
బదిలీ చెల్లింపు అనేది ఏదైనా వస్తువులు లేదా సేవలు అందించని లేదా మార్పిడి చేయని వ్యక్తికి లేదా సంస్థకు వన్ వే చెల్లింపు.
❍ బదిలీ చెల్లింపు అనేది ఉత్పత్తి లేదా సేవకు బదులుగా ద్రవ్యాన్ని బదిలీని సూచిస్తుంది. ఉదా: పెన్షన్లు, సబ్సిడీలు, నిరుద్యోగ భృతి, స్కాలర్‌షిప్స్, కానుకలు, విరాళాలు, రుణాలు పై వడ్డీ మొ॥వి.
❍ బదిలీ చెల్లింపులనే ఏకపక్ష బదిలీలు అని కూడా అంటారు. లేదా చాలక బదిలీలు అంటారు.

**6. రుతు సంబంధ నిరుద్యోగిత (సీజనల్ అన్-ఎంప్లాయ్‌మెంట్) :**

❍ సాధారణంగా వ్యవసాయ రంగంలో ఈ రుతు సంబంధ నిరుద్యోగిత ఉంటుంది.
❍ వ్యవసాయ రంగంలో ఏటా సాగు సమయంలో పంటకోత సమయంలో మాత్రమే శ్రామికులకు పని ఉంటుంది. మిగితా సమయంలో ఏ పనీ ఉండదు. అంటే సంవత్సరంలో 7,8 నెలలు మాత్రమే పని ఉంటుంది. మిగిలిన నెలలు పని ఉండదు. దీనిని ఋతుసంబంధ నిరుద్యోగిత అంటారు.
❍ సంవత్సరంలో కొంత కాలం పని ఉండి, మరికొంత కాలం పని లేకపోవడం, కొన్ని ఋతువులలో పని ఉండి, మరికొన్ని ఋతువులలో పని లేకపోవటాన్ని ఋతుసంబంధ నిరుద్యోగిత అంటారు.
❍ ఋతుసంబంధ నిరుద్యోగితను కాలిక నిరుద్యోగిత అని కూడా అంటారు.

**7. సంఘృష్టి నిరుద్యోగిత (ఫ్రిక్షనల్‌అన్‌ఎంప్లాయ్ మెంట్)**

❍ శ్రామికులు ఒక వృత్తి నుండి మరొక వృత్తిలోకి, ఒక రంగం నుండి మరొక రంగంలోకి, ఒక పరిశ్రమ నుండి మరొక పరిశ్రమలోకి, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంలోకి మారినపుడు ఏర్పడే నిరుద్యోగాన్ని సంఘృష్టి నిరుద్యోగిత అంటారు. సంఘృష్టి నిరుద్యోగిత తాత్కాలిక స్వభావం కల్గి ఉంటుంది.
❍ సంఘృష్టి నిరుద్యోగితను ఘర్షణ నిరుద్యోగిత అని, ఒరిపిడి నిరుద్యోగిత అని కూడా అంటారు.

**8. బ్యాంకు అర్థం :**

❍ ప్రపంచ, దేశ, ఆర్థిక వ్యవస్థ, ఆర్థికాభివృద్ధిలో బ్యాంకులు ప్రముఖ పాత్ర వహిస్తాయి. బ్యాంకింగ్ వ్యవస్థ లేకుండా నేటి ఆర్థికాభివృద్ధిని సాధించలేం, ఊహించలేం.ప్రపంచంలో ఒకదేశ ఆర్థిక విధానాలను అంటే ద్రవ్యకోశ విధానాల రూపకల్పనలో వాటిని అమలు చేయటంలో బ్యాంకులు, బ్యాంకింగ్ వ్యవస్థ ప్రముఖ పాత్ర వహిస్తుంది.
❍ బ్యాంకు అనే పదాన్ని వివిధ దేశాల్లో వివిధ రకాల పేర్లతో వివిధ ప్రయోజనాలతో వాడుతున్నారు. Bank అనే ఆంగ్ల పదానికి అర్థం ద్రవ్యాన్ని మారకం చేయడం.
❍ Banko అనే ఇటాలియన్, Bank అనే జర్మనీ పదం నుండి Bank అనే ఆంగ్లపదం ఆవిర్భవించింది.
❍ Banque అనే గ్రీక్ పదం అర్థం బల్ల.
❍ ఇటలీలో Banco అనే పదం అర్థం బల్ల.
❍ జర్మనీలో Banc అనే పదం అర్థం ఉమ్మడి నిల్వ.
❍ ఒక నిర్దిష్ట ప్రదేశంలో బల్లలపై ద్రవ్యాన్ని మార్పిడి చేసే ప్రక్రియగా పేర్కొ నటం జరిగింది. ప్రారంభంలో ద్రవ్య మార్పిడికి మాత్రమే ఈ పదాన్ని ఉపయోగించేవారు. వీరు చిల్లర నాణాలను బెంచీలపై ఉంచి, ఆర్థిక కార్యకలాపాలను సాగించడంలో ఈ పదం వాడుకలోకి వచ్చింది.

ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.






# సివిల్స్‌కు వేళాయె...!

## Mains పరీక్షకు సన్నద్ధత ...

**ప్రిలిమినరీలో విజయం సాధించడం కేవలం ప్రారంభ అడుగు మాత్రమే. నిజమైన పరీక్ష మెయిన్స్. ప్రిలిమినరీలోని మార్కులు కేవలం మెయిన్స్‌కు అర్హత కు ఉపయోగపడతాయి. మెయిన్స్‌లో సాధించిన మార్కులు మాత్రమే విజయం సాధించే మార్గాన్ని నిర్ణయిస్తాయి.**

**మెయిన్స్ పేపర్ A భారతీయ భాష 300 మార్కులు**

వ్యాస రూప సమాధానం, ప్యాసేజెస్, వ్యాసాన్ని కుదించి వ్రాయడం, తెలుగు నుండి ఆంగ్లముకు తర్జుమా, ఆంగ్లం నుండి తెలుగుకు తర్జుమా, సొంత వాక్యాలు, పర్యాయ పదాలు, వ్యతిరేక పదాలు, అక్షర దోషం లాంటి వాటికి వివరంగా రాయాలి, ఇది కేవలం క్వాలిఫైయింగ్ మాత్రమే, 75 మార్కులు వస్తె సరిపోతుంది. (ఏదైనా గ్రామర్ పుస్తకం,స్పష్టమైన భాష కోసం ఏదైనా దినపత్రిక. )

**పేపర్ B ఇంగ్లీష్ 300 మార్కులు**

వ్యాసం, పాసేజ్ నుండి ప్రశ్నలకు సమాధానాలు, వ్యాసాన్ని కుదించి రాయడం, సెంటెన్స్ ను తిరిగి రాయడం, మిస్సింగ్ వర్డ్స్, వెర్బ్ ఫామ్, ఆంటోనిమ్స్, అప్రోప్రియట్ వర్డ్, ఇడియమ్స్, ఫ్రేజెస్ ఉంటాయి. క్వాలిఫైయింగ్ మాత్రమే, 75 మార్కులు వస్తె సరిపోతుంది.(ఏదైనా గ్రామర్ పుస్తకం, స్పష్టమైన భాష కోసం ఏదైనా దినపత్రిక).

PAPER-I Essay, PAPER-II GS-I ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, హిస్టరీ, జియోగ్రఫీ ఆఫ్ వరల్డ్, సొసైటీ , PAPER-III GS-II గవర్నెన్స్, కాన్స్టిట్యూషన్, పాలిటి, PAPER-IV GS-III- టెక్నాలజీ, ఎకనామిక్ డెవలప్మెంట్, బయో డైవర్సిటి, ఎన్విరాన్మెంట్, సెక్యూరిటీ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ PAPER-V GS-IV ఎథిక్స్, ఇంటెగ్రిటీ అండ్ ఆప్టిట్యూడ్, I- V పేపర్లు 250 మార్కులకు ఉంటాయి. వీటిని రాంకింగ్‌కు పరిగణిస్తారు.

**Mains GS-I,II,III,IV పరీక్షలో విజయానికి కీలక అంశాలు**

**1. Time Management**

- మెయిన్స్‌లో మూడు గంటల్లో అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. ప్రతి క్షణం విలువైనది. నిమిషాల వ్యవధిలో సరైన సమాధానాలు రాయడం ముఖ్యము.

**2. Daily Preparation**

- సిలబస్ ప్రకారం ప్రతి రోజు న్యూస్ పేపర్ చదవాలి.
- సమకాలీన అంశాలపై విశ్లేషణ చేయాలి.
- ముఖ్యమైన పాయింట్లను క్లుప్తంగా నోట్స్‌లో నమోదు చేసుకోవాలి.

**3. Practice & Previous Papers**

- పూర్వ ప్రశ్న పత్రాలు చదివి అవగాహన పెంచుకోవాలి. రోజు రెండు ప్రశ్నలను ప్రాక్టీస్ చేయడం అలవాటు చేసుకోవాలి.

**4. Weekly Test**

- వారానికి ఒకసారి టెస్ట్ రాసి, సమయపాలన మరియు క్వాలిటీ పరిశీలించాలి.

**5. Toppers Answer Sheets**

- టాపర్స్ ఎలా సమాధానాలు రాస్తారో గమనించడం, శైలిని తెలుసుకోవడం. సమాధానాలను స్ట్రక్చర్డ్‌గా రాయడం, పాయింట్లను క్రమంగా ఉంచడం నేర్చుకోవడం.

**6. Mentorship & Feedback**

- అవసరమైన సందర్భాల్లో సీనియర్స్, మెంటార్స్ సలహాలు తీసుకోవాలి. తప్పులు సరిదిద్దుకుని, తగిన విధంగా ప్రిపరేషన్ చేయాలి. ఈ మొత్తం ప్రిపరేషన్ స్వయంకృషి మీద ఆధారపడి ఉంటుంది. నిన్ను నువ్వు పరీక్షించుకోవడం, ప్రతి రోజు రివ్యూ చేయడం, ప్రాక్టీస్ చేయడం తప్పనిసరి.

**Essay (250 మార్కులు)విజయానికి సూచనలు**

**1. సమకాలీన అంశాల అవగాహన**

- ప్రపంచం, దేశం, సమాజంలో జరుగుతున్న ముఖ్యమైన సమకాలీన విషయాలను అర్థం చేసుకోవడం. సమస్యలను విశ్లేషించి, వాటి మూల కారణాలు మరియు ప్రభావాలను తెలుసుకోవడం.

**2. వివిధ కోణాల్లో అంశాన్ని పరిశీలించడం**

- ఒక అంశంపై ఒక్కదానికి పరిమితం కాకుండా, దానిని విభిన్న కోణాల నుండి విశ్లేషించడం.
- సోషల్, ఎకనామిక్, పొలిటికల్, ఎథికల్ వంటి విభిన్న అంశాల ప్రభావాలను చేర్చడం.



**3. బహుముఖ (multifaceted) రచన**

- ఒక అభ్యర్థి రెండు సంబంధిత అంశాలపై వ్యాసాలు రాయగలగాలి. ప్రతి వ్యాసం ప్రధాన అంశానికి కట్టుబడి, వాస్తవపరమైన, అనుకూల ఉదాహరణలతో ఇవ్వాలి.

**4. క్రమపద్ధతిలో ఆలోచనలు**

- వ్యాసం సులభంగా చదవ గలిగేలా ఉండాలి, తగిన ఆర్డర్ లో లాజికల్ గా రాస్తూ పరిచయం, ప్రధాన అంశాలు, ఉపసంహారం (Conclussion) – ఈ మూడు భాగాలు స్పష్టంగా వివరించాలి.

**5. సంక్షిప్తత (Brevity) మరియు స్పష్టత**

- అనవసర మాటలు లేకుండా, అంశాన్ని సంక్షిప్తంగా, ప్రభావవంతంగా వ్యక్తపరచడం. స్పష్టమైన మరియు ఖచ్చితమైన భాషను ఉపయోగించడం.

**6. ప్రభావవంతమైన వ్యక్తీకరణ**

- వ్యాసం చదివిన వ్యక్తిపై గాడా ప్రభావం పడేలా, వాస్తవాల ఆధారంగా, స్ఫూర్తిదాయకంగా రాయడం.
- స్పష్టమైన స్ట్రక్చర్ మరియు శైలి మంచి మార్కులకు కీలాంటిది.

Optional Paper VI & VII 500 M

UPSC లో లిటరేచర్ (సాహిత్యం) తోపాటు మరో 25 సబ్జెక్టులు అందుబాటులో ఉంటాయి. ఈ సబ్జెక్టులలో, అభ్యర్థి తన ఆసక్తి,ప్రిపరేషన్ అండ్ వ్యక్తిగత పరిచయం ప్రకారం ఒక సబ్జెక్ట్‌ను ఎంచుకోవాలి.

ఆప్షనల్ సబ్జెక్ట్, ఎస్సే, మరియు ఎథిక్స్ మార్కులు ర్యాంక్ పై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అందువల్ల సబ్జెక్ట్ ఎంపికలో అత్యంత జాగ్రత్త వహించాలి.

**1. వ్యక్తిగత ఆసక్తి**

- అభ్యర్థి తన డిగ్రీలో చదివిన సబ్జెక్ట్ ను ఎంపిక చేసుకోవచ్చు, కానీ ఇది తప్పనిసరి కాదు.అభ్యర్థి ఆ సబ్జెక్ట్‌లో నిజంగా ఆసక్తి కలిగి ఉండాలి. సబ్జెక్ట్ పట్ల మక్కువ లేకపోతే, దీర్ఘకాల ప్రిపరేషన్ సులువుగా ఉండదు.

**2. మెటీరియల్ మరియు గైడెన్స్**

- ఆప్షనల్ సబ్జెక్ట్ చదువుతున్నప్పుడు సరైన పుస్తకాలు, రిఫరెన్సులు, మరియు టాపర్స్ గైడెన్స్ అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించుకోవాలి.
- మంచి మెంటార్ మరియు ఒక ఇద్దరు లేదా ముగ్గురు కలిపిన గ్రూప్ ఉంటే ప్రిపరేషన్ క్వాలిటీ పెరుగుతుంది.

**3. ఆప్షనల్ సబ్జెక్ట్ యొక్క ప్రభావం**

ఎస్సే, ఎథిక్స్, మరియు ఆప్షనల్ మార్కులు ఇంటిగ్రేటెడ్ గా ర్యాంక్‌ను డిసైడ్ చేస్తాయి. అందువల్ల, సబ్జెక్ట్ సులభంగా చదివే విధంగా, ఆసక్తికరంగా, మెంటర్స్ /గైడెన్స్ అందుబాటులో ఉండేలా ఎంచుకోవడం కీలకం.

స్క్రైబ్

కమిషన్ నియమించిన స్క్రైబ్ గానీ, అభ్యర్థి స్వయంగా ఏర్పాటు చేసుకున్న స్క్రైబ్ గానీ, వారి విద్యార్హత పరీక్షకు నిర్దేశించిన కనీస అర్హత ప్రమాణాలను మించరాదు. అయితే, స్క్రైబ్ యొక్క విద్యార్హత ఎల్లప్పుడూ కనీసం మ్యాట్రిక్యులేషన్ లేదా అంతకంటే ఎక్కువగా ఉండాలి. స్క్రైబ్ సౌకర్యం పొందుతున్న అభ్యర్థికి పరీక్ష కాలంలో ప్రతి గంటకు ఇరవై (20) నిమిషాల సమయం అదనంగా మంజూరు చేయబడుతుంది.

**ఇంటర్వ్యూ ఉద్దేశ్యం**

ఇంటర్వ్యూ (వ్యక్తిత్వ పరీక్ష) అభ్యర్థి మానసిక సామర్థ్యం మరియు వ్యక్తిత్వ లక్షణాలను అంచనా వేయడానికి ఉద్దేశించబడింది. ప్రత్యేక జ్ఞానాన్ని పరీక్షించడానికి కాదు, అభ్యర్థి ఇప్పటికే వ్రాత పరీక్షలలో (ప్రిలిమ్స్, మెయిన్స్) తన జ్ఞానాన్ని నిరూపించుకున్నాడు కనుక.

**1.ఇంటర్వ్యూలో పరిశీలించబడే అంశాలు**

- ఇంటర్వ్యూలో ప్రధానంగా ఈ లక్షణాలు అంచనా వేయబడతాయి. మేధస్సు (Intellect), అభ్యర్థి సమస్యలను తర్కంగా పరిష్కరించే సామర్థ్యం, సామాజిక అవగాహన (Social Awareness) సమాజం, చుట్టుపక్కల పరిస్థితులపై అవగాహన, ప్రస్తుత వ్యవహారాలపై ఆసక్తి (Interest in Current Affairs) దేశ, ప్రపంచ స్థాయి సంఘటనల్లో చురుకైన ఆసక్తి. మానసిక అప్రమత్తత (Mental Alertness) త్వరిత స్పందన, పరిస్థితులను గుర్తించగల సామర్థ్యం. తీర్పు సమతుల్యత (Judgment & Balance) వివిధ పరిస్థితులలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం. నాయకత్వ నైపుణ్యం (Leadership Skills) సమూహాన్ని నాయకత్వం వహించగల సామర్థ్యం. మేధో మరియు నైతిక సమగ్రత (Intellectual & Moral Integrity) సత్యం, న్యాయం, ఆచరణాత్మక నైతికత.

**2. ఇంటర్వ్యూ విధానం:**

- ఇంటర్వ్యూ కఠినమైన ప్రశ్నలతో పరీక్ష కాదు, కానీ సహజమైన, ఉద్దేశపూర్వక సంభాషణ రూపంలో ఉంటుంది.
- అభ్యర్థి తన వ్యక్తిత్వం, ఆలోచన శైలి, మరియు ప్రవర్తనకు సంబంధించిన అంశాలను రివీల్ చేయడానికి ఇది ఒక ప్లాట్‌ఫారమ్.
- అభ్యర్థి తన స్పష్టమైన, సమగ్రమైన దృష్టితో ఉన్న అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తం చేయగలగాలి.
- ఇంటర్వ్యూ వ్రాత పరీక్ష కంటే భిన్నంగా, అభ్యర్థి యొక్క వ్యక్తిత్వం, మానసిక సామర్థ్యం, సమాజం మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకునే దృక్పథంను పరీక్షిస్తుంది. ఇది కేవలం జ్ఞానాన్ని పరీక్షించడం కాదు, అభ్యర్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని, ఆలోచనా నైపుణ్యాన్ని, నైతికతను మరియు నాయకత్వ లక్షణాలను అంచనా వేస్తుంది.

అభ్యర్థులకు వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా సర్వీస్, క్యాడర్ కేటాయించబడుతుంది. ఏ పరీక్షకు సిద్ధం కావాలన్నా, ముందుగా సరైన ప్రణాళిక, స్థిరమైన కృషి, విజయాన్ని సాధించాలనే దృఢ సంకల్పం, అలాగే ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొనే ధైర్యం అవసరం. ఈ లక్షణాలు ఉన్నప్పుడే సివిల్స్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల్లో విజయం సులభమవుతుంది.

**ప్రతిభా సేతు–**

ప్రతిభా సేతు అనేది UPSC ప్రారంభించిన ఒక కొత్త డిజిటల్ వేదిక. ఈ పథకం ద్వారా UPSC పరీక్షల్లో అన్ని దశలు పూర్తి చేసినా ఎంపిక జాబితాలో చోటు పొందలేని ప్రతిభావంత అభ్యర్థులకు మరో అవకాశం కల్పించ బడుతుంది. ఈ వేదిక అభ్యర్థులను ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్, మరియు ప్రైవేట్ సంస్థలతో కలిపే సేతువుగా పని చేస్తుంది. సంస్థలు అభ్యర్థుల వివరాలను ప్రతిభా సేతులో పరిశీలించి తగిన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయి.



P. Prashanth
Civils Mentor
Hyderabad

**Subject wise Marks Analysiss**

| Subject | 2021 | 2022 | 2023 | 2024 | 2025 | Avg |
|---|---|---|---|---|---|---|
| Ancient | 04 | 04 | 01 | 02 | 01 | 03 |
| Art&Culture | 04 | 02 | 06 | 04 | 06 | 04 |
| Medieval | 04 | 05 | 02 | 01 | 01 | 03 |
| Modern | 08 | 04 | 04 | 05 | 08 | 06 |
| Polity | 18 | 15 | 16 | 14 | 15 | 16 |
| Geography | 10 | 11 | 23 | 18 | 13 | 15 |
| Economy | 8 | 17 | 14 | 15 | 12 | 15 |
| Environment | 16 | 12 | 12 | 15 | 13 | 14 |
| Science&Tech | 12 | 15 | 06 | 13 | 08 | 10 |
| Current Affair | 06 | 15 | 16 | 13 | 23 | 14 |

**CUT-OFF Marks 2024**

| | Category | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | UR | EWS | OBC | SC | ST | PwBD-1 | PwBD-2 | PwBD-3 | PwBD-5 |
| Prelims | 87.98 | 85.92 | 87.98 | 79.03 | 74.23 | 69.42 | 65.30 | 40.56 | 40.56 |
| Mains | 729 | 696 | 702 | 685 | 684 | 663 | 696 | 307 | 361 |
| Interview | 947 | 917 | 910 | 880 | 884 | 876 | 913 | 701 | 461 |

**CUT-OFF Marks 2023**

| | UR | EWS | OBC | SC | ST | PwBD-1 | PwBD-2 | PwBD-3 | PwBD-5 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Prelims | 75.41 | 68.02 | 74.75 | 59.25 | 47.82 | 40.40 | 47.13 | 40.40 | 33.68 |
| Mains | 741 | 706 | 712 | 694 | 692 | 673 | 718 | 396 | 445 |
| Interview | 953 | 923 | 919 | 890 | 891 | 894 | 930 | 756 | 589 |

**Number of Attempts**

| Category | Age | Attempts |
|---|---|---|
| General | 21-32 | 6 |
| OBC | 21-35 | 9 |
| SC,ST | 21-37 | Unlimited |
| PwD General, OBC,EWS | 21-42 | 9 |
| PwD SC,ST | 21-42 | Unlimited |



# బాలలు .. భావిభారత నిర్మాతలు

**నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా..**

మన దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. జవహర్‌లాల్ నెహ్రూకు బాలలంటే ఎంతో అభిమానం. బాలల పట్ల ఆయన చూపిన ఆప్యాయతానురాగాలకు గుర్తుగా ఈ రోజును బాలల పండుగగా దేశమంతటా ఉత్సాహంగా నిర్వహిస్తున్నాం. ఐతే బాలల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 20వ తేదీన జరుపుకుంటారు. బాలల దినోత్సవాన్ని జరపాలన్న స్వర్గీయ వి.కె. కృష్ణమీనన్ ఆలోచనను జనరల్ అసెంబ్లీ 1954లో ఆమోదించింది. 1959 నవంబర్ 20వ తేదీన బాలల హక్కుల ప్రకటనను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. అప్పటి నుంచి నవంబర్ 20న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1989లో అదే తేదీన బాలల హక్కులపై ఒక ఒప్పందం కుదిరింది. కనుక నవంబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

**నేటి బాలలే రేపటి పౌరులు**

నేటి బాలలే రేపటి పౌరులు.ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం 18 సంవత్సరాలలోపు ఉన్నవారంతా బాలలే. బాలల పట్ల శ్రద్ధ వహించి వారిని సక్రమ మార్గంలో తీర్చిదిద్దినపుడే వారు మంచి పౌరులుగా తయారై దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతారు. బాలల సంరక్షణపై గతంలోనే అనేక చర్యలు చేపట్టినప్పటికీ వాటి అమలుపట్ల తగిన శ్రద్ధ కనబరచకపోవడంతో ఆశించిన ఫలితాలు సాధ్యపడలేదు. 1924లో బాలల హక్కులపై జెనీవా ప్రకటనలో పిల్లలపట్ల, వారి సంరక్షణ పట్ల తీసుకోవాలిసిన శ్రద్ధ గురించి వివరించారు. 1959లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ బాలల హక్కులపై ఒక ఒప్పందాన్ని ఆమోదించింది. దీనిలో బాలలు ఆహ్లాదం, అభిమానం, అవగాహన నిండిన వాతావరణంలో పెరగాలని, ప్రత్యేక సంరక్షణ సహాయం బాలల హక్కని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో మానవ హక్కుల కమిషన్ రూపొందించిన బాలల హక్కుల ఒప్పందాన్ని 1989 నవంబర్ 20న ఐరాస సాధారణ సభ ఆమోదించింది. బాలల శ్రేయస్సు పరిరక్షణకు దీనిలో తగిన చర్యలు సూచించారు. 1974లో భారత ప్రభుత్వం బాలలకు సంబంధించి జాతీయ విధానాన్ని ప్రకటించింది. దీనిలో బాలలకు పరిపూర్ణ శారీరక, మానసిక వికాసానికి తోడ్పడేలా చర్యలు తీసుకోవాలని చెప్పింది. 1992లో బాలలకు నిబద్ధమైన జాతీయ కార్యాచరణ ప్రణాళికను భారత ప్రభుత్వం ఆమోదించింది. 1990 బాలల హక్కుల ఒప్పందానికి భారత దేశం పూర్తి మద్దతును తెలియజేసింది.

**భారత రాజ్యాంగం- బాలల హక్కులు**

భారతరాజ్యాంగం బాలలకు అనేక హక్కులను కల్పించింది. 86వ రాజ్యాంగ సవరణ ప్రకారం విద్యను ప్రాథమిక హక్కుగా మార్చారు. రాజ్యంగంలో నూతనంగా 21(ఎ) నిబంధనను చేర్చారు. దీని ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల లోపు బాలలకు నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య హక్కుగా లభిస్తుంది. విద్యాహక్కు చట్టం 2010 ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వచ్చింది.

- రాజ్యాంగంలో 24వ నిబంధన ప్రకారం 14 సంవత్సరాల లోపు బాలలు ప్రమాదకరమైన పనులు చేయడం నిషేధించారు.
- రాజ్యాంగంలో 39 నిబంధన ప్రకారం బాలల అభివృద్ధికి సౌకర్యాలు కల్పించాలి. తగని పనులలో వారిని నియమించరాదు.
- నిబంధన 39–ఈ ప్రకారం బాలల లేత ప్రాయం దురుపయోగానికి గురి కానీయకుండా చూడాలి. 39 ఎఫ్ ప్రకారం బాలలు ఆరోగ్యకరమైన రీతిలోనూ, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుతమైన పరిస్థితులలో అభివృద్ధి చెందేలా అవకాశాలు, సౌకర్యాలు కల్పించాలి. బాల్యాన్ని, యవ్వనాన్ని దోపిడీ నుంచి నైతిక, భౌతిక, పతనావస్థనుండి కాపాడాలి.
- 45వ నిబంధన ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలకు నిర్బంధోచిత ప్రాథమిక విద్య కల్పించాలి.
- 47వ నిబంధన ప్రకారం బాలలలందరికీ పుష్టికరమైన ఆహారం, ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలి.

**బాలల హక్కుల కమీషన్ :** బాలల హక్కుల పరిరక్షణకు 2007లో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేశారు. 18 సం.లలోపు వయసు గల బాలలందరకూ ఈ చట్టం ప్రకారం రక్షణ లభిస్తుంది. బాలల హక్కుల కమీషన్ బాలలకోసం అమలవుతున్న వివిధ పథకాలను, సౌకర్యాలను పరిశీలించి సమీక్షించి తగిన సిఫారసులు చేస్తుంది. బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించి తగిన చర్యలను సూచిస్తుంది. జాతీయ స్థాయిలోపాటు, రాష్ట్రస్థాయిలో కూడా గోవా, కర్నాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలు బాలల హక్కుల కమీషన్‌ను ఏర్పాటు చేశాయి.

**బాలలే భావిభారత పౌరులు. వారు శారీరకంగా, మానసికంగా, నైతికంగా ఎదిగినపుడే పరిపూర్ణ మూర్తిమత్వంతో ఉత్తమ పౌరులుగా రూపొంది దేశాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తారు. నెహ్రూ కలలుగన్న భావిభారతావనిని నిర్మిస్తారు. బాలల హక్కులను పరిరక్షించినపుడే అది సాధ్యం. ఇందుకు ప్రజలు, ప్రభుత్వం, ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలి.**




**బాలల హక్కులు**

చాలామంది అసలు బాలలకు హక్కులున్నాయనే విషయాన్నే గుర్తించరు. కానీ సమాజంలో మిగతా వర్గాలతోపాలు బాలలకుసైతం హక్కులున్నాయి.

- విద్యాహక్కు : విద్యపొందడం బాలలందరకూ హక్కు. వ్యక్తి ప్రగతికే కాక మొత్తం జాతి నిర్మాణానికి, పురోగతికి ప్రాథమిక విద్య పునాది. అందువల్లే విద్యహక్కుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు.
- బాలలందరకూ తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరిచే హక్కు ఉంది. అయితే ఎక్కువ మంది పిల్లలు, తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయుల మితిమీరిన అజమాయిషీ వల్ల వ్యక్తపరిచే హక్కును కోల్పోతున్నారు.
- బాలబాలికలందరూ సమతుల ఆహారాన్ని పొందే హక్కును కలిగి ఉన్నారు. కానీ మన దేశంలో చాలా కుటుంబాల్లో బాలికలను నిర్లక్ష్యం చేస్తున్నారు. వారికి సమతుల ఆహారాన్ని అందించడంలేదు.
- బాలలందరూ ఆరోగ్య పరిరక్షణ హక్కును కలిగి ఉన్నారు. భారత దేశంలో రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో 50శాతం మంది పూర్తిగా టీకాలు వేయించుకోవడం లేదు. పోషకాహార లోపం కారణంగా బాలలు అనారోగ్యానికి గురవుతున్నారు.
- బాలలందరకూ దోపిడీ నుండి రక్షణ పొందే హక్కు ఉంది. కానీ భారత దేశంలో అధికారిక లెక్కల ప్రకారం దాదాపుగా 2 కోట్ల మంది ఏదోవిధంగా దోపిడీకి గురవుతున్నారు. ముఖ్యంగా బాల కార్మిక వ్యవస్థ బాలల హక్కులను కాలరాస్తోంది.
- బాలలందరకూ ఆహ్లాదకరంగా గడిపేందుకు హక్కు ఉంది. క్రీడలు, వినోద భరితమైన మానసికోల్లాసానికి తోడ్పడే కార్యక్రమాల్లో స్వేచ్ఛగా పాల్గొనే హక్కు ఉంది. నేటి విద్యావ్యవస్థలో దీనికి తగిన ప్రాధాన్యత లభించడంలేదు.

**మనమేం చేయాలి...?**

బాలల హక్కుల పరిరక్షణకు చట్టపరంగా అనేక ఏర్పాట్లున్నప్పటికీ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ తోడ్పడాలి. అందుకై ఈ కింది చర్యలను చేపట్టాలి.

- బాలల హక్కుల పట్ల జాగరూకతతో వ్యవహరించి వారి హక్కులను పరిరక్షించాలి. బాలలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వేచ్ఛగా గడిపేలా వారి బాల్యాన్ని అనుభవించేలా తోడ్పడాలి.
- బాలలకు అత్యంత ముఖ్యమైనది విద్య. వారి మనోవికాసానికి తోడ్పడేలా విద్య నందించాలి. సృజనాత్మకతను పెంపొందించేలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధించాలి. తల్లిదండ్రులు కూడా వారి విద్యాభ్యాసంలో సహకరించాలి.
- బాలికల పట్ల లైంగిక వివక్షతను విడనాడాలి. బాలురతో సమానంగా బాలికలకు కూడా పౌష్టికాహారాన్ని అందజేయాలి. విద్యాబుద్ధులు చెప్పించేటప్పుడు కూడా వారి పట్ల వివక్ష విడనాడాలి.
- బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి వ్యక్తి తనవంతు తోడ్పాటునందించాలి. తమ గృహాల్లో బాల కార్మికులను నియమించకూడదు.
- ప్రభుత్వం చట్టాలు చేయడంతోపాటు వాటి అమలుకు కృషి చేయాలి.స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి.
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి. విద్య ఆసక్తికరంగా ఉండేలా బోధించుటయే కాక వృత్తివిద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి.

బాలల హక్కుల పరిరక్షణ ఏ ఒక్కరివల్లో అయ్యేపని కాదు. ప్రజలు, ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ విధంగా మొత్తం సమాజం కృషి చేసినపుడే బాలల హక్కులు పరిరక్షించబడి బాలలు భావిభారత పౌరులుగా ఎదుగుతారు.

– వేణుమాధవ్

## నెహ్రూ జీవిత విశేషాలు



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశపు ప్రప్రథమ ప్రధానమంత్రి. అంతేకాకుండా 58 ఏళ్ల స్వతంత్ర భారత దేశ చరిత్రలో సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసిన మహనీయుడు. నవభారత నిర్మాణ శిల్పి గా ఆయన పేరు చరిత్ర పుటలలో అజరామరంగా నిలిచిపోయింది. ప్రపంచ శాంతి కోసం, ఆయన నిరంతరంకృషి చేశారు.

నెహ్రూ 1889వ సంవత్సరం నవంబర్ నెల 14వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ పట్టణంలో జన్మించాడు. ఆయన తండ్రి సుప్రసిద్ధ న్యాయవాది, దేశ భక్తుడు మోతీలాల్ నెహ్రూ, తల్లి స్వరూపరాణి. నెహ్రూ ప్రాథమిక విద్యాభ్యాసం ఇంటివద్దనే జరిగింది. ఆయనకు ఇంటి దగ్గర ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యను నేర్పించారు. వారిలో ఫెర్డినాండ్ టి. బ్రూక్స్ అనే ఐరిష్ జాతీయుడైన ఉపాధ్యాయుడంటే జవహర్‌కు చాలా అభిమానం, బ్రూక్సుకు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను గురించి, దివ్యజ్ఞానాన్ని (థియోసఫీ) గురించి చాలా లోతైన విజ్ఞానం ఉండేది. ఆయన భగవద్గీతను ఉపనిషత్తులను దగ్గరగా అధ్యయనం చేశాడు. ఆయన చేతిలో జవహర్‌లాల్ ప్రాథమిక విద్యాభ్యాసం సాగింది.

తరువాత ఆయన విద్యాభ్యాసం ఇంగ్లాండులోని హారోలోని బ్రిటీష్ పబ్లిక్ స్కూల్‌లో కొనసాగింది. పద్దెనిమిది సంవత్సరాల వయస్సులో ఆయన కేంబ్రిడ్జిలోని ట్రినిటీ కాలేజిలో ప్రవేశించాడు. 1910లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఆయన పట్టభద్రతనొందాడు. అటు తరువాత ఇంగ్లాండులోనే న్యాయశాస్త్ర అధ్యయనం గావించాడు.

1912లో భారతదేశానికి తిరిగి వచ్చిన నెహ్రూ అలహాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించాడు. 1916లో కమలాదేవితో వివాహం జరిగింది. అదే సంవత్సరంలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలలో మొదటి సారిగా మహాత్మాగాంధీని కలుసుకున్నారు.

1919లో నెహ్రూ జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించారు. 1929లో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడయ్యాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. స్వాతంత్ర్యం తర్వాత మనదేశానికి ప్రథమ ప్రధాని అయ్యారు. ప్రపంచ చరిత్రలో గొప్ప నాయకుల్లో ఒకరిగా నిలిచిపోయారు.

## వివిధ దేశాలలో బాలల దినోత్సవం

ప్రపంచవ్యాప్తంగా 191 దేశాలు యుఎన్ జనరల్ అసెంబ్లీలో బాలల హక్కుల తీర్మానాన్ని 1959 నవంబర్ 20న ఆమోదించాయి. నాటి నుంచి నవంబర్ 20న అంతర్జాతీయ బాలల దినోత్సవం (యూనివర్శల్ చిల్డ్రన్స్ డే) గా జరుపుకుంటున్నారు. ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ డేను జూన్ 1వ తేదీన జరుపుకుంటున్నారు. బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవంగా దీనిని జరుపుకుంటున్నారు. అయితే వివిధ దేశాలు తమ తమ ప్రాధాన్యతలననుసరించి వివిధ తేదీల్లో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. వాటి వివరాలు పరిశీలిద్దాం.

- అల్బేనియా – జూన్ 1
- బంగ్లాదేశ్, పాకిస్థాన్, కెనడా, ఈజిప్ట్ – నవంబర్ 20
- బ్రెజిల్ – అక్టోబర్ 12
- చైనా, రష్యా – జూన్ 1
- ఇజ్రాయెల్ – అక్టోబర్ 19
- క్యూబా – జులై 3వ ఆదివారం
- అమెరికా – జూన్ 2వ ఆదివారం
- జపాన్ – మే 5
- సింగపూర్ – అక్టోబర్ 1
- ఉత్తర కొరియా – జూన్ 2
- దక్షిణ కొరియా – మే 5
- మధ్య ఆఫ్రికా దేశాలు – డిసెంబర్ 25
- అర్జెంటినా – ఆగస్టు 2వ ఆదివారం
- ఆస్ట్రేలియా – జులై మొదటి ఆదివారం
- కోస్టారికా – సెప్టెంబర్ 9
- ఈజిప్టు – నవంబర్ 20
- జర్మనీ – సెప్టెంబర్ 20
- ఇండోనేషియా – జులై 23

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# నూతన విద్యా విధానం -2020

**నూతన విద్యా విధానం -2020**

(New Education Policy-2020)

ప్రపంచ మానవాళి వికాసం ఒకప్పుడు సహజ వనరుల లభ్యత పై ఆధారపడేది కానీ మారిన కాలమాన పరిస్థితుల దృష్ట్యా భవిష్యత్ మానవ సమాజాల మనుగడలో సహజ వనరులతో పాటు మానవ వనరుల పాత్ర గణనీయంగా ఉండనున్నది. మానవ వనరుల వెలికితీతలో విద్య క్రియాశీల సాధనంగా మారుతున్నది. ప్రపంచ జనాభాలో అగ్ర స్థానంలో వున్న భారత్ తన జనాభాను మానవ వనరుల సంపదగా మార్చుకోగలిగితే ప్రపంచంలో అన్ని రంగాలలో ముందు వరుసులో ఉండే అవకాశాలున్నాయి.

స్వాతంత్ర్యానంతరం మానవ వనరుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూనే ఉన్నాయి. జాతీయ విద్యారంగ అభివృద్ధి అధ్యయనం కోసం 1964లో కొఠారీ కమీషన్ను ఏర్పాటు చేయడం జరిగింది. 1986లో జాతీయ విద్యావిధానాన్ని రూపొందించి దీనిలో భాగంగా ఆపరేషన్ బ్లాక్బోర్డ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని అన్ని ఆవాసాలలో కిలోమీటరు పరిధిలో పాఠశాల ఏర్పాటు వాటిలో కనీస మౌలిక సదుపాయాల, కల్పన ఉపాధ్యాయుల నియామకం, వారికి శిక్షణ అందించి విద్యార్థి కేంద్రీకృత విద్యావిధానానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అయితే వివిధ కారణాల వల్ల ఆశించిన ఫలితాలు లభించలేదు.

మారుతున్న ప్రపంచ గమనంతో పాటు భారత్ వేగంగా మార్పుచెంది ప్రపంచ అవకాశాలను పొందాలంటే విద్యారంగంలో అనేక సంస్కరణలు అనివార్యం, ప్రస్తుత విద్యావిధానం ఒక రకంగా నిరుద్యోగులను తయారుచేసే యంత్రాంగంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఉపాధి రహిత విద్యార్హతలు నిరుద్యోగిత రేటును పెంచుతున్నాయి. వీటికి పరిష్కారం లభించాలంటే, దేశ ప్రగతిలో, ఆర్థికాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలంటే నైపుణ్యాలతో కూడిన గుణాత్మక విద్య తప్పనిసరి, విద్యార్థులలో జీవన నైపుణ్యాలను పెంచి శాస్త్రసాంకేతిక రంగాభివృద్ధికి తగినట్లుగా దేశంలోని మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే విధానాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైంది.

దేశంలో ఆర్థిక, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో నూతన విద్యావిధాన రూపకల్పనకు గాను ప్రొ.కస్తూరి రంగన్ అధ్యక్షతన కమిటిని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కమిటి సిఫార్సుల ఆధారంగా దేశ పౌరుల వికాసానికి, సమాజ ప్రగతికి తోడ్పడే సాధనంగా విద్యను పరిగణించి నూతన విద్యావిధానం 2020ను రూపొందించడం జరిగింది. ఈ విధానం ప్రధాన లక్ష్యం అందరికి నాణ్యమైన విద్యను అందించడం ద్వారా దేశాన్ని సుస్థిరమైన, శక్తివంతమైన జ్ఞాన సమాజంగా మార్చడం కోసం భారతీయ కేంద్రీకృత విద్యావ్యవస్థను రూపొందించడం. నూతన విద్యావిధానం 2020 ఉన్నత విద్యాభివృద్ధికి పది లక్ష్యాలను రూపొందించడం జరిగింది.

1. రాబోయే 5 సంవత్సరాలలో ఉన్నత విద్యా రంగంలో ప్రవేశాలను రెట్టింపు చేయడం, భౌగోళికంగా సామాజికంగా వెనుకబడిన అన్ని వర్గాలకూ దీనిని అందుబాటులోకి తేవడం.
2. ఉన్నత విద్యా రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయడం.
3. దేశీయ విద్య నాణ్యతను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెంపొందించడం.
4. నాణ్యతకు భరోసా ఇచ్చే విధంగా అన్ని విద్యా సంస్థలకు గుర్తింపు (అక్రిడేషన్) ఇవ్వాలి.
5. ఉన్నత విద్యారంగంలో పాలనా సంస్కరణలు తెచ్చి పటిష్టమైన పాలనా వ్యవస్థను నెలకొల్పడం.
6. శిక్షణ తీరును మెరుగుపరిచి విద్యా సాంకేతికతను మరింత విస్తరించి ఎక్కువ మందికి ఉన్నత విద్యను



అందుబాటులోకి తేవడం.
7. ఉన్నత విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్ళే విద్యార్థుల ఉద్యోగిత శక్తిని రెట్టింపు చేయడం.
8. మేథో సంపత్తి భారత ప్రపంచంలోని మొదటి మూడు స్థానాలలో ఉండే విధంగా పరిశోధనలను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం.
9. ప్రపంచంలోని మొదటి వెయ్యి విశ్వవిద్యాలయాల జాబితాలో కనీసం 50 భారతీయ యూనివర్సిటీలకైనా స్థానం లభించేలా చూడటం.
10. విద్యా రంగంలో భారతదేశాన్ని ప్రపంచ గమ్యస్థానంగా మార్చడం, దేశవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలన్నింటిలో పూర్వ బాల్య సంరక్షణ విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొనడం ఈ విద్యావిధానంలో జరిగింది.

అంతేకాకుండా అంగన్ వాడి కేంద్రాలను పాఠశాల విద్యలో భాగంగానే పరిగణించాలని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసనా సామార్థ్యం. మేధోపరమైన అభివృద్ధికి ఆధారంగా పాఠశాల విద్యలో 5+3+3+4 విధానాన్ని సూచించారు.

పాఠశాల విద్యలోని వయసును నాలుగు దశలుగా విభజించడం జరిగింది. నూతన విద్యావిధానంలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రవేశ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులకు, శిక్షణార్థులకు పాఠ్యాంశాల పై సమగ్రంగా అవగాహన కల్పించడం, నైపుణ్యాలను పెంపొందించడం, వృత్తివిద్యా కోర్సులను ప్రాథమిక స్థాయినుండి ప్రవేశపెట్టడం జరుగుతుంది.

నూతన విద్యావిధానం-2020 ఒక విధంగా విద్యా హక్కు చట్టం 2009 పరిధిని మరింత విస్తరించింది. విద్యా హక్కును 3 నుండి 18 సంవత్సరాల వరకు విస్తరించడంతోపాటు విద్యా భోదనలో మార్పులకు శ్రీకారం చుట్టి శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి తగినట్లుగా రూపొందించడం జరిగింది. నాణ్యతలేని భోదన అందించే విద్యా సంస్థలను మూసివేయాలని ఈ విద్యా విధానంలో పేర్కొనడం హర్షించదగ్గ విషయం.

ఈ విద్యా విధానం అమలులో భాగంగా పాఠశాలల ఏర్పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకం, ఆధునిక, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి దోహదపడేలా ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం, పాఠశాల విద్యలో పిల్లలపై ఒత్తిడి తగ్గించే విధంగా పాఠ్యాంశాలను రూపొందించడం, ముఖ్యంగా వీటిలో మానవీయ విలువలకు, విద్యతోపాటు, కళలు, సంగీతం, ఆట పాటలు, యోగ, సమాజ సేవా రంగాలలో విద్యార్థులు భాగస్వాములయ్యే విధంగా, అంతిమంగా నిజ జీవితానికి ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించడం వంటివి నూతన విద్యా విధానంలో కీలకమైన అంశాలుగా ఉన్నాయి. అన్ని స్థాయిలలో సాంకేతికతను అనుసంధానించడం, లింగపరమైన అసమానతలను తొలగించడం, రాష్ట్రీయ శిక్షా ఆయోగ్, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ను ఉన్నత విద్యా మండలిగా మార్చడం, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో జీవన నైపుణ్యాల పెంపునకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా పాఠ్యాంశాలను రూపొందించాలని నూతన విద్యా విధానంలో పేర్కొన్నారు.

ప్రపంచంలో మార్పులు అత్యంత వేగంగా సంభవిస్తున్నాయి విజ్ఞానఆధారిత సమాజాలే భవిష్యత్తును కొనసాగించనున్నాయి. దేశఅభివృద్ధికి విద్య ప్రధాన ఆధారంగా నిలువనున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టేందుకు గాను ఏర్పాటుచేసిన సుబ్రమణియన్ కమిటి చేసిన సిఫార్సులకు అనుగుణంగా కస్తూరి రంగన్ కమిటి ప్రస్తుత విద్యా విధానంలో కీలక సవరణలను సూచించింది. దేశీయ విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చేందుకు అవసరమైన 20 కీలకమైన ప్రతిపాదనలను రూపొందించింది. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో పరిమాణాత్మక, గుణాత్మక మార్పులు రావాలంటే ఆర్థిక మద్దతు అనివార్యమని భావించి 2030 నాటికి విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ వ్యయాన్ని కేటాయించాలని, ఉపాధ్యాయ విద్యలో నాణ్యతను పెంచడానికి ఆ బాధ్యతను విశ్వవిద్యాలయాలకు బదిలీ చేయాలని, అందరికి విద్య అందుబాటులో ఉండాలని, విద్య పొందడంలో వివక్షత ఉండరాదని, విద్య కల్పనలో జవాబుదారితనం ఉండాలని కమిటి సిఫార్సు చేసింది. కస్తూరి రంగన్ కమిటి ప్రస్తుతమున్న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ పేరును విద్యా మంత్రిత్వ శాఖగా మార్చాలని, విద్యా ప్రగతిని పర్యవేక్షించడానికి ప్రధానమంత్రి అధ్యక్షతన జాతీయ విద్యా కమీషన్ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతమున్న అంగన్వాడీ కేంద్రాలను విద్యాశాఖ పరిధిలోకి తెచ్చి శిశు విద్య నుండి ఇంటర్ వరకు పాఠశాల విద్యగా పరిగణించాలని సూచించింది.

ప్రపంచ బ్యాంకు సమకాలిన విద్యా విధానానికి సంబంధించి విద్య అనేది వ్యక్తికి స్వేచ్ఛను ప్రసాదించేదిగా ఉండాలని పూర్వ మాధ్యమిక విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యలో టెక్నాలజీ వినియోగం పెరగాలని అభిప్రాయపడింది. పూర్వ ప్రాథమిక దశను నిర్లక్ష్యం చేయడం వల్ల సుమారు 15 కోట్ల మంది పిల్లలకు విద్యా హక్కు చట్టం వర్తించలేకపోయింది. విద్యను సమ్మిళితం చేయడంలో పశ్చిమ దేశాలు విజయం సాధించాయి. ఈ దేశాలలో దివ్యాంగ పిల్లలను కూడా మిగతా పిల్లలతో సమానంగా చూసే విధానం కొనసాగుతున్నది.

**Dr. P. Harish,**
**Director**
**Perfect Academy,**
**Hyderabad.**



## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

టెట్, డిఎస్సీ, గ్రూప్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, పోలీస్ జాబ్స్ మొదలగు కాంపిటీటివ్ పోటీ పరీక్షలకు ఉపయోగం

# జనరల్ సైన్స్- జీవశాస్త్రం కంటెంట్

జీవశాస్త్రం కంటెంట్ – సూక్ష్మ జీవులు

**ఇవి విశ్వములో వింత జీవులు అని చెప్పవచ్చు ఎందుకనగా ఈ జీవులు ఏ ప్రదేశములోనైనా ఉండడానికి కావలిసిన వ్యవస్థ వుండడమే.. అంటే నిజంగా చెప్పాలంటే ఇందుకలవని అందులేవని సందేహము వలదు... ఎందెందు వెతికినా అందందు కలవు ... అంటే గాలిలో, నీటిలో, వేడినీటిలో, బురదలో, ఉప్పునీళ్లలో, ఉప్పునెలల్లో, మంచులో, ఆకాశంలో, భూమి మీద, భూమి లోపల, సజీవులలో, నిర్జీవులలో ఉంటాయన్న మాట.**

సూక్ష్మ అంటే అతి చిన్నపరిమాణం, అంటే సూక్ష్మజీవులని ప్రత్యక్షంగా మన సాధారణ కంటితో చూడలేము ఈ సూక్ష్మజీవులని చూడాలన్న, పరిశీలన చేయాలన్న , ప్రయోగాలు చేయాలన్న సాధారణ సూక్ష్మ దర్శిని నుండి ప్రస్తుతం డిజిటల్ సూక్ష్మ దర్శినిని ఉపయోగించాలి .

- సూక్ష్మజీవులని ఇంగ్లిష్ లో మైక్రోబ్స్ అంటారు , వీటి గూర్చి చదువే శాస్త్రాన్ని మైక్రోబయాలజీ అంటారు
- దాదాపుగా ఒక ట్రిలియన్ జాతుల సూక్ష్మజీవులు ఉన్నాయని అంచనా, కానీ వాటిలో 99 శాతం మనకు తెలియకుండానే ఉన్నాయి. అంటే సూక్ష్మజీవుల గురుంచి ఇప్పటివరకు తెలిసింది ఒక శాతమే సూక్ష్మజీవులు బాక్టీరియా, ఆర్కియా, ప్రోటోజోవా, శిలీంధ్రాలు, ఆల్గే, లైకెన్లు, స్లైమ్ మోల్డ్స్ , వైరస్లు మరియు ప్రియాన్లు అను మొదలగు రకాలు ఉన్నాయి...
- ఎప్పుడైనా సూక్ష్మజీవులు అనగానే మనకు అవి రోగాలను మాత్రమే కలిగిస్తాయని తెలుసు .. కానీ వాటి వల్ల చాలా ఉపయోగాలు కూడా ఉన్నాయని తెలుసు కుందాం.
- ఆంటోనీ వాన్ లీవెన్ హుక్ మొదటిసారిగా సూక్ష్మజీవుల ను గుర్తించి ,పరిశీలించి ప్రయోగాలు జరపడము చేత లీవెన్ హుక్ ను సూక్ష్మ మజీవుల పితామహుడిగా పిలుస్తారు.
- ఆ తరువాత లూయిస్ పాశ్చర్ విస్తృతంగా సూక్ష్మజీవుల (బాక్టీరియా )మీద ప్రయోగాలు చేసి పాశ్చరైజేషన్ ప్రక్రియను రాబిస్ ,ఆంత్రాక్స్ కోసం మొదటి టీకాలను అభివృద్ధి చేశాడు మరియు సూక్ష్మక్రిమి సిద్ధాంతాన్ని ప్రతి పాదించాడు కావున లూయిస్ పాశ్చర్ ని ఆధునిక సూక్ష్మజీవశాస్త్ర పితామహుడుగా మరియు బాక్టీరియాలజీ పితామహుడిగా పరిగనిస్తారు.
- మార్టినస్ విల్లెం బీజెరింక్ అనే పదాన్ని మొదటగా ఉపయోగించి మరియు వైరస్లు కేవలం ద్రవ విషాలు కాదని, పునరుత్పత్తి మరియు వ్యాధిని కలిగించే కాంటాజియం వివమ్ ఫ్లూయిడమ్ (అంటువ్యాధి జీవన ద్రవం) అని స్థాపించాడు కావున ఇతన్ని వైరాలజీ పితామహుడు గా భావిస్తారు.
- డిమిత్రి ఇవనోవ్స్కిపొగాకు మొజాయిక్ వ్యాధికి కారణమయ్యే ఏజెంట్ ఫిల్టర్ చేయదగినదని, అంటే అది బ్యాక్టీరియాను నిరోధించే ఫిల్టర్ల ద్వారా వెళ్ళగలదని ఆయన మొదట కనుగొన్నాడు. ఇతన్ని వైరస్‌ల సహ–ఆవిష్కర్త మరియు వైరాలజీ వ్యవస్థాపకుడు అని కూడా అంటారు.
- ఎప్పుడైనా సూక్ష్మజీవులు అనగానే మనకు అవి రోగాలను మాత్రమే కలిగిస్తాయని తెలుసు .. కానీ వాటి వల్ల చాలా ఉపయోగాలు కూడా ఉన్నాయని తెలుసు కుందాం. మొదటగా మనకు నిత్యజీవితములో ఉపయోగపడే సూక్ష్మజీవుల గురించి తెలుసుకుందాం....

1. **లాక్టిక్ యాసిడ్ బాక్టీరియా** (LAB) :
పాలను పెరుగుగా మార్చడం, పెరుగులో విటమిన్ $B_{12}$ ను పెంచడం,మన కడుపులో వ్యాధి కారక సూక్ష్మజీవులను తనిఖీ చేయడం , ఆహారం జీర్ణం చేసే ఆమ్లాలను ఉత్పత్తి చేయడం మరియు ప్రోబయోటిక్స్ ను కలిగి ఉండడం, దోసె, ఇడ్లీ వంటి ఆహార పదార్థాలను తయారు చేయడానికి ఉపయోగించే పిండిని పులియబెట్టి ఉబ్బిపోయేలా చేయడం , $CO_2$ వాయువును విడుదల చేసి పిండి ని ఉబ్బినట్లు చేయడం

2. **శాఖరో మైసెస్ సెర్వెసియే ( శిలీంద్రం) : (బేకర్స్ ఈస్ట్ /బ్రీవేర్స్ ఈస్ట్ )** : రొట్టె తయారీకి ఉపయోగించే పిండిని పులియబెట్టడం, చక్కెరను ఆల్కహాల్‌గా మార్చడం (కిణ్వ ప్రక్రియ), కల్లు (టాడీ), తాటి పండ్ల నుండి రసాన్ని పులియబెట్టడం, చేపలు, సోయాబీన్ మరియు వెదురు రెమ్మల ద్వారా ఆహార పదార్థాలను తయారు చేయడానికి (కిణ్వ ప్రక్రియ), ఇథనాల్ (ఇథైల్ ఆల్కహాల్) పులియబెట్టిన పానీయాలు అయిన వైన్, బీర్, విస్కీ, బ్రాందీ, మరియు రమ్ మొదల గునవి తయారు చేయడములో ఉపయోగపడుతుంది

3. **ప్రొపియోని బాక్టీరియం షెర్మాన్**: నాణ్యత , సువాసన, రుచి మరియు పెద్ద రంధ్రాలు వుండే ఉండే స్విస్ జున్నుని తాయారు చేస్తుంది




## సూక్ష్మ జీవులు

4. **పెన్సిలియం రాక్వె ఫోర్ట్ ( శిలీంద్రం)** : సువాసన గల రాక్వె ఫోర్ట్ జున్ను తయారు చేస్తుంది
5. **పెన్సిలియం నోటాటం ( శిలీంద్రం)** : పెన్సిలిన్ అనే యాంటీబయాటిక్ లభిస్తుంది
6. **స్ట్రెప్టో మైసెస్ స్పీసీస్ (బాక్టీరియా)** : టెట్రా సైక్లిన్ , ఎరిత్రోమైసిన్ , స్ట్రెప్టోమైసిన్ , నియోమైసిన్ మరియు కన్నా మైసిన్ మొదలగు యాంటీబయాటిక్స్ లభిస్తాయి
7. **ఆస్పెర్‌గిల్లస్ నైగర్ ( శిలీంధ్రం)** నుండి సిట్రిక్ ఆమ్లం లభిస్తుంది.
8. **ఎసిటోబాక్టర్ అసిటి ( బాక్టీరియం)** నుండి ఎసిటిక్ ఆమ్లం లభిస్తుంది.
9. **క్లోస్ట్రిడియం బ్యూటిలికం ( బాక్టీరియం)** నుండి బ్యూటరిక్ ఆమ్లం లభిస్తుంది.
10. **లాక్టోబాసిల్లస్ ( బాక్టీరియం)** నుండి లాక్టిక్ ఆమ్లం లభిస్తుంది.
11. **బాసిల్లస్ మరియు సూడోమోనాస్ (బాక్టీరియా), ఆస్పెర్‌గిల్లస్ మరియు పెన్సిలియం (శిలీంధ్రాలు ), మరియు కాండిడా మరియు సాక్రోరోమైసెస్ (ఈస్ట్‌లు)** : నుండి లైపేజ్ ఎంజైమ్ లభించును, లిపేస్‌లను డిటర్జెంట్ ఫార్ములేషన్లలో ఉపయోగిస్తారు మరియు లాండ్రీ నుండి జిడ్డుగల మరకలను తొలగించడంలో సహాయపడతాయి.
12. **ఆస్పెర్‌గిల్లస్ నైగర్ ( శిలీంధ్రం) మరియు వివిధ బాసిల్లస్ (బాక్టీరియా)** : జాతుల నుండి పెక్టినేస్ మరియు ప్రోటీయోజస్ ఎంజైమ్ లు లభించును
13. **స్ట్రెప్టోకోకస్ ( బాక్టీరియం )** నుండి స్ట్రెప్టోకైనేజ్ ఎంజైమ్ లు లభించును , జన్యు ఇంజనీరింగ్ ద్వారా సవరించబడిన స్ట్రెప్టోకినేస్ ఎంజైమ్ గుండెపోటుకు దారితీసే మయోకార్డియల్ ఇన్ఫెక్షన్ కు గురైన రోగుల రక్త నాళాల నుండి గడ్డలను తొలగించడానికి క్లాట్ బస్టర్ గా ఉపయోగించబడుతుంది .
14. **ట్రైకోడెర్మా పాలీస్పోరం ( శిలీంధ్రం)** : నుండి సైక్లోస్పోరిన్ అను బయో ఆక్టివ్ మాలిక్యూల్ లభించును, దీనిని రోగులలో అవయవ తిరస్కరణను నివారించడానికి మరియు ఆటో ఇమ్యూన్ వ్యాధుల చికిత్సకు వైద్యపరంగా ఉపయోగించ బడుతుంది
15. **మొనాస్కస్ పర్ప్యూరియస్ (యూస్టు , శిలీంధ్రం)** : నుండి స్టాటిన్స్ మరియు రెడ్ ఈస్ట్ రైస్ లభిస్తాయి . స్టాటిన్‌లు రక్త–కొలెస్ట్రాల్ తగ్గించే ఏజెంట్లుగా వాణిజ్యీకరించబడ్డాయి. ఇది కొలెస్ట్రాల్ సంశ్లేషణకు కారణమైన ఎంజైమ్‌ను పోటీగా నిరోధించడం ద్వారా పనిచేస్తుంది.
రెడ్ ఈస్ట్ రైస్ అనునది సాంప్రదాయ చైనీస్ పులియబెట్టిన ఆహారం, ఇక్కడ బియ్యం మీద మొనాస్కస్ పర్ప్యూరియస్ అనే ఫంగస్ పెరుగు తుంది. ఇది సహజంగా లభించే స్టాటిన్స్‌ను కలిగి ఉంటుంది మరియు దీనిని ఆహార పదార్థంగా విక్రయిస్తారు.
16. **సూడోమోనాస్ మరియు బాసిల్లస్ ( ఏరోబిక్ బ్యాక్టీరియా)** : నీటి శుద్ధి చికిత్సలో సేంద్రియ పదార్థాన్ని విచ్ఛిన్నం చేయడానికి
17. **మెథనోసార్సినా ( వాయురహిత బ్యాక్టీరియా)** : డైజెస్టర్లలో మీథేన్‌ను ఉత్పత్తి చేయడానికి
18. **సూడోమోనాస్, బాసిల్లస్, నైట్రోసోమోనాస్ మరియు నైట్రోబాక్టర్ ( వాయుస హితబ్యాక్టీరియా)** : ఆక్సిజన్ సమక్షంలో వృద్ధి చెందుతాయి, సేంద్రీయ కార్బన్ సమ్మేళనాలను విచ్ఛిన్నం చేస్తాయి
19. **మెథనోసార్సిన, మెథనోసేటా, క్లోస్ట్రిడియం (వాయురహిత బ్యాక్టీరియా)** : ఆక్సిజన్ లేకుండా సంక్లిష్ట సేంద్రియ పదార్థాన్ని విచ్ఛిన్నం చేయడానికి మరియు మీథేన్ మరియు కార్బన్ డయాక్సైడ్ (బయోగ్యాస్) ను ఉత్పత్తి చేస్తాయి
20. **ఎశ్చ రిషియా కోలి , ఎంటెరోబాక్టర్ ( వాయుసహిత బ్యాక్టీరియా, వాయురహిత బ్యాక్టీరియా )** : ఇది వివిధ చికిత్సా వాతావరణాలలో మరియు డీనైట్రిఫికేషన్ వంటి ప్రక్రియలలో పాల్గొంటాయి
21. **నైట్రోసోమోనాస్ మరియు నైట్రోబాక్టర్ (నైట్రిఫైయింగ్ బ్యాక్టీరియా):** అమ్మోనియాను నైట్రేట్‌గా మారుస్తాయి.
22. **సూడోమోనాస్, థియోబాసిల్లస్ డెనిట్రిఫికన్స్, అక్రోమోబాక్టర్, బాసిల్లస్, మైక్రోకాకస్ (డీనైట్రిఫైయింగ్ బ్యాక్టీరియా)** :వాయురహిత పరిస్థితులలో నైట్రేట్‌లను నైట్రోజన్ వాయువుగా మారుస్తాయి.
23. మెథనోబాక్టీరియం ,మెథనోకాకస్ మరియు మెథనోబ్రేవిబాక్టర్: బయోగ్యాస్ ను ఉత్పత్తి చేస్తాయి
24. సూడోమోనాస్లా, బాసిల్లస్, ఆల్కాలిజెన్స్, ఎంటరో బాక్టర్ మరియు ఫ్లావోబాక్టీరియం: బయోరిమి డియేషన్ లో పాల్గొంటాయి
25. బాసిల్లస్ తురింజియెన్సిస్, ట్రైకోడెర్మా మరియు బాకులోవైరస్‌లు: బయోకంట్రోల్ ఏజెంట్లుగా పనిచేస్తాయి
26. రైజోబియం, అజోటోబాక్టర్, అజోస్పిరిల్లమ్,నీలి–ఆకుపచ్చ ఆల్గే (సైనోబాక్టీరియా) మరియు మైకోరైజా( శిలీంధ్రాలు) :బయో ఫెర్టిలైజర్లులను ఉత్పత్తి చేస్తాయి.



అనుకలి రాముడు
M.A, MSc, B.Ed.
సీనియర్ ఫ్యాకల్టీ
వనపర్తి.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. అత్యధిక ICC మహిళా క్రికెట్ ప్రపంచ కప్ టైటిళ్లను గెలుచుకున్న దేశం ఏది?**
ఎ) ఇంగ్లాండ్ బి) భారతదేశం
సి) ఆస్ట్రేలియా డి) న్యూజిలాండ్
జవాబు: సి) ఆస్ట్రేలియా

**2. భారతదేశం-అమెరికా సైన్యాల మధ్య ఏ ద్వైపాక్షిక వ్యాయామం నిర్వహించబడుతుంది?**
ఎ) వజ్ర ప్రహార్
బి) యుధ్ అభ్యాస్
సి) కోప్ ఇండియా
డి) మలబార్
జవాబు: బి) యుద్ధ్ అభ్యాస్

**3. ఇటీవల యునెస్కో క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీగా ఏ భారతీయ నగరాన్ని ఎంపిక చేశారు?**
ఎ) వారణాసి బి) లక్నో
సి) అమృత్‌సర్ డి) కోల్‌కతా
జవాబు: బి) లక్నో

**4. యునెస్కో క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీగా నియమించబడిన మొదటి భారతీయ నగరం ఏది?**
ఎ) ముంబై బి) ఢిల్లీ
సి) హైదరాబాద్ డి) చెన్నై
జవాబు: సి) హైదరాబాద్


**5. GSAT-7R ను ప్రయోగించడానికి ఏ ప్రయోగ వాహనం ఉపయోగించబడింది?**
ఎ) పిఎస్ఎల్‌వి బి) జిఎస్ఎల్‌వి
సి) ఎల్‌విఎం3 డి) ఎస్ఎస్ఎల్‌వి
జవాబు: సి) LVM -3 (లాంచ్ వెహికల్ మార్క్-3)

**6. ప్రపంచంలో మొట్టమొదటి థోరియం-టు-యురేనియం ఇంధన మార్పిడిని సాధించిన దేశం ఏది?**
ఎ) భారతదేశం బి) యునైటెడ్ స్టేట్స్
సి) చైనా డి) రష్యా
జవాబు: సి) చైనా

**7. భారతదేశంలో మొట్టమొదటి సిలికాన్ కార్బైడ్ సెమీకండక్టర్ సౌకర్యం ఏ రాష్ట్రంలో ప్రారంభించబడింది?**
ఎ) గుజరాత్ బి) కర్ణాటక
సి) ఒడిశా డి) తెలంగాణ
జవాబు: సి) ఒడిశా

**8. వరుసగా 5వ సంవత్సరం భారతదేశంలో అత్యుత్తమ సంస్థగా ఏ భారతీయ సంస్థ తన స్థానాన్ని నిలుపుకుంది?**
ఎ) ఐఐటీ బాంబే బి) ఐఐటీ ఢిల్లీ
సి) ఐఐఎస్సీ బెంగళూరు
డి) ఐఐటీ మద్రాస్
జవాబు: బి) ఐఐటీ ఢిల్లీ

**9. ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన రోహన్ బోపన్న ఏ క్రీడలతో సంబంధం కలిగి ఉన్నారు?**



ఎ) టెన్నిస్ బి) ఫుట్‌బాల్
సి) బ్యాడ్మింటన్ డి) బాక్సింగ్
జవాబు: ఎ) టెన్నిస్

**10. 2025 నవంబర్‌లో కుష్టు వ్యాధిని గుర్తించదగిన వ్యాధిగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఏది?**
ఎ) ఒడిషా బి) బీహార్
సి) మహారాష్ట్ర డి) గుజరాత్
జవాబు: సి) మహారాష్ట్ర

**11. భారతదేశంలో తొలిసారిగా ఎయిర్ అంబులెన్స్ మరియు హెలికాప్టర్ టూరిజం సేవలను ప్రారంభించిన రాష్ట్రం ఏది?**
ఎ) హిమాచల్ ప్రదేశ్
బి) మధ్యప్రదేశ్
సి) ఉత్తర ప్రదేశ్
డి) గుజరాత్
జవాబు: బి) మధ్యప్రదేశ్

**12. అంతర్జాతీయ బయోస్పియర్ రిజర్వ్ దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటారు?**
ఎ) నవంబర్ 1 బి) నవంబర్ 2
సి) నవంబర్ 3 డి) నవంబర్ 4
జవాబు: సి) నవంబర్ 3

**13. అంతర్జాతీయ గ్రీన్ హైడ్రోజన్ సమావేశం (ICGH 2025) ఏ నగరంలో జరిగింది?**
ఎ) న్యూఢిల్లీ బి) చెన్నై
సి) హైదరాబాద్ డి) బెంగళూరు
జవాబు:ఎ) న్యూ ఢిల్లీ

**14. నవంబర్ 2025లో జమ్మూ & కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ప్రారంభించబడిన ప్రధాన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ పేరు ఏమిటి?**
ఎ) ఆపరేషన్ మేఘదూత్
బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రక్షక్
డి) ఆపరేషన్ ఛత్రు
జవాబు: డి) ఆపరేషన్ ఛత్రు

**15. దేశంలో మొట్టమొదటిసారిగా మహిళా ఉద్యోగులందరికీ నెలకు ఒక రోజు వేతనంతో కూడిన రుతుసెలవును ఆమోదించిన రాష్ట్రం ఏది?**
ఎ) కర్ణాటక బి) కేరళ
సి) తమిళనాడు డి) ఒడిశా
జవాబు: ఎ) కర్ణాటక

**16. మేఘాలయలోని ఏ తెగ వారు నోంగ్‌క్రెమ్ నృత్య ఉత్సవాన్ని జరుపుకుంటారు?**
ఎ) గారో బి) ఖాసీ
సి) జైంతియా డి) హాజోంగ్
జవాబు: బి) ఖాసి

**17. ఐక్యరాజ్యసమితి జల సదస్సులో చేరిన తొలి దక్షిణాసియా దేశం ఏది?**
ఎ) భారతదేశం బి) పాకిస్తాన్
సి) బంగ్లాదేశ్ డి) నేపాల్
జవాబు: సి) బంగ్లాదేశ్

**18. GSAT-7 సిరీస్‌లోని ఏ ఉపగ్రహానికి రుక్మిణి అనే మారుపేరు ఉంది?**
a) GSAT-7 b) GSAT-7A
c) GSAT-7B d) GSAT-7C
జవాబు: ఎ) GSAT-7

**19. GSAT-7A ప్రధానంగా ఏ సేవా విభాగానికి సేవలు అందిస్తుంది?**
ఎ) భారత నావికాదళం
బి) భారత వైమానిక దళం
సి) భారత సైన్యం
డి) తీరప్రాంత రక్షక దళం
జవాబు: బి) భారత వైమానిక దళం

**20. CCI ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ) ముంబై బి) కోల్‌కతా
సి) న్యూఢిల్లీ
డి) బెంగళూరు
జవాబు: సి) న్యూఢిల్లీ



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**

# విద్య, ఉద్యోగ సమాచారం




**గ్రూప్-3 కు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన**

గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువ పత్రాలను టీజీపీఎస్సీ నవంబర్ 11 నుంచి నవంబర్ 26 వరకు పరిశీలించనుంది. హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటుంది. హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకురావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ www.tgpsc.gov.in వెబ్‌సైట్‌లో ఉంచింది.

**తెలంగాణ టెట్**

తెలంగాణ రాష్ట్రంలో ఏటా రెండుసార్లు టెట్ నిర్వహణలో భాగంగా ఈ ఏడాదికి రెండో సారి టెట్ నవంబర్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2025 సంవత్సరానికి తొలి విడత టెట్ నోటిఫికేషన్ ఈ ఏడాది జూన్‌లో జారీ చేశారు. జులై 22న ఫలితాలు వెల్లడించారు. రెండో విడత నోటిఫికేషన్ నవంబర్‌లో ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో అర్హత సాధించాలని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించటంతో నవంబర్‌లో విడుదల చేసే టెట్‌కు ప్రాధాన్యత పెరిగింది.

**రైల్వేలో భారీ రిక్రూట్‌మెంట్**

భారతీయ రైల్వే టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టులకు



వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. వివరాలు....

**నాన్‌టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (అండర్ గ్రాడ్యుయేట్) ఖాళీల వివరాలు....**

కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్: 2424
అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్: 394
జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్: 163
ట్రైనీ క్లర్క్: 77
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఉంటుంది. దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబర్ 27,2025

**నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (గ్రాడ్యుయేట్)**

కమర్షియల్ కమ్ టికెట్ సూపర్వైజర్: 161
స్టేషన్ మాస్టర్: 615
గూడ్స్ రైలు మేనేజర్: 3416
జూనియర్ అకౌంట్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్: 921
సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్: 638
ట్రాఫిక్ అసిస్టెంట్: 59

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత. జూనియర్ అకౌంట్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులకు ఇంగ్లీష్/హిందీ టైపింగ్‌లో ప్రావీణ్యం ఉండాలి.

ఎంపిక విధానం : కంప్యూటర్ ఆధారిత టెస్ట్ (టైర్ 1, టైర్ 2) కు తోడు టైపింగ్ స్కిల్‌టెస్ట్/కంప్యూటర్ ఆధారిత ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఉంటుంది.

దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబర్ 20

జూనియర్ ఇంజనీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, మెటలర్జికల్ అసిస్టెంట్ పోస్టులు...

అర్హత: పోస్టును బట్టి సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిప్లొమా/ బీఎస్సీ డిగ్రీ పాసై ఉండాలి.

ఎంపిక: రెండు దశల్లో కంప్యూటర్ ఆధారిత టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, రైల్వే మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుంది.

దరఖాస్తుకు ఆఖరు తేదీ: నవంబర్ 20

**ఎస్‌బీఐ పీవో మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల.**

ప్రొబేషనరీ ఆఫీసర్స్ మెయిన్స్ పరీక్ష ఫలితాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) విడుదల చేసింది. ఈ ఫలితాలకు అధికారిక వెబ్‌సైట్ sbi.co.in చూడండి. సెప్టెంబర్ 13వ తేదీన మొత్తం 541 పోస్టులకు ఈ పీవో పరీక్షను ఎస్‌బీఐ నిర్వహించింది. ఈ పరీక్షల ద్వారా 500 రెగ్యులర్, 41 బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయనుంది.

**బెల్‌లో 340 ప్రొబేషనరీ ఇంజినీర్లు**

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 340 ప్రొబేషనరీ ఇంజినీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. వీటిలో ఈడబ్ల్యూఎస్‌కు 34, అన్‌రిజర్వ్డ్ 139, ఓబీసీ-ఎన్‌సీఎల్ 91, ఎస్సీ 51, ఎస్టీ 25 చొప్పున కేటాయించారు.

అర్హతలు: సంబంధిత బ్రాంచ్‌తో బీఈ లేదా బీటెక్ 60 శాతం మార్కులతో పూర్తి చేసి ఉండాలి. 2025, అక్టోబర్ 1 నాటికి 25 ఏండ్లు మించకూడదు. దరఖాస్తు ఫీజు: రూ.1180, ఎస్టీ, ఎస్సీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులకు ఎలాంటి ఫీజు లేదు.

దరఖాస్తులకు చివరి తేదీ: నవంబర్ 14

వివరాలకు www.bel-india.in వెబ్‌సైట్ చూడండి.